# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 251 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 8 మే 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## రెగ్యులర్ ట్రాఫిక్‌లోనే
## సీఎం రేవంత్
### ట్రాఫిక్ ఆపకుండా నేరుగా ప్రయాణం

**హైదరాబాద్, మే 7 (నమస్తే ఉదయం)**

తన కాన్వాయ్ కోసం సాధారణ ప్రజలకు ఆటంకం కలిగించొద్దంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి డీజీపీని బుధవారం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఆయన కాన్వాయ్ సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణం చేసింది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి తన నివాసానికి రెగ్యులర్ ట్రాఫిక్‌లోనే సీఎం వెళ్లడం విశేషం. తన కాన్వాయ్ రాకపోకల కోసం నగరవ్యాప్తంగా ప్రజల వాహనాలను నిలిపివేయొద్దంటూ నిన్న సీనియర్ పోలీసు అధికారులకు సీఎం ఆదేశించారు. రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యల్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సీఎం కాన్వాయ్ కదలికల సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయడానికి బదులుగా ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఒకే లేన్‌లో కదలడానికి అనుమతించారు.

## పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే
# ప్రభుత్వ సంకల్పం
### 20 లోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**మంత్రి పొంగులేటి**

**ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు సకాలంలో**

**విడుదల చేయాలని పొంగులేటి ఆదేశం**

**హైదరాబాద్, మే 7 (నమస్తే ఉదయం)**

ఈనెల 20వ తేదీలోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని మంత్రి సూచించారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సేకరించి వినియోగించని భూముల్లో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.

హౌసింగ్, రెవెన్యూ అంశాలపై : లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో అదనపు తహశీల్దార్‌ను నియమించనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జిల్లా కలెక్టర్లు దానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు, నిజమైన భూ యాజమానులకు చట్టపరంగా హక్కులను కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశమయ్యారు.




అక్రమాలకు తావులేకుండా : ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరువ చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఎక్కువ అధికారాలను కలెక్టర్లకే ఇచ్చినట్లు మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను సకాలంలో విడుదలయ్యేలా చూడాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా అర్హులకే ఫలాలు దక్కేలా చూడాలని ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్న భూవివాదాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త రిజిస్ట్రేషన్ ఆఫీసు, నల్గొండ అర్బన్, రూరల్ ఎమ్మార్వో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరగా మంత్రి పొంగులేటి దానికి అంగీకరించారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో రాజకీయ యుద్ధం

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారు ధ్వంసం**

**గంగుల కమలాకర్ కార్యాలయంపై దాడి**

**లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు**

**కరీంనగర్, మే 7 (నమస్తే ఉదయం)**

కరీంనగర్‌లో రాజకీయ యుద్ధం మొదలైంది. కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ శ్రేణులు ఆగ్రహంతో వీధుల్లోకి వచ్చాయి. పెద్ద ఎత్తున తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధికారిక క్యాంప్ ఆఫీస్ ముట్టడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్కడే ప్రెస్ మీట్ నిర్వహించడానికి వచ్చిన బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో కౌశిక్ రెడ్డి కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి.ప్రభుత్వ ..మిగతా 2లో






### వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి
# రూ.10 లక్షలకు పెంపు

**మహిళా స్వయం సహాయక బృందాలకు వడ్డీలేని రుణాలు**

**రూ.10 లక్షల రుణానికి వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందన్న సీతక్క**

**2025-26 ఆర్థిక సంవత్సరంలో**

**రూ.25,228 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు వెల్లడి**

**హైదరాబాద్, మే 7 (నమస్తే ఉదయం)**

మహిళా సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మహిళా స్వయం సహాయక బృందాలకు ఇస్తున్న వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. స్వయం సహాయక ..మిగతా 2లో



# కొనసాగుతున్న ఉత్కంఠ

**తమిళనాట గవర్నర్‌తో మరోమారు విజయ్ భేటీ**

**మెజార్టీకి అవసరమైన మద్దతు లేఖలు కోరిన గవర్నర్**

**టివికె పార్టీకి అధికారం దక్కడంపై తొలగని అనిశ్చితి**

**చెన్నై, మే 7 (నమస్తే ఉదయం)**

తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ..మిగతా 2లో

## పదేళ్లలో గ్లోబల్ సిటీగా
# హైదరాబాద్

**భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు**

**అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి**

**నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026లో మంత్రి శ్రీధర్ బాబు**




**హైదరాబాద్, మే 7 (నమస్తే ఉదయం)**

అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా ఆకర్షించేలా... పదేళ్లలో హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా నగరాల అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిం చేలా... భవిష్యత్తు అవసరాలకు అనుగుణం గా మౌలిక సదు పాయాల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. గురువారం ముంబైలో నిర్వహించిన 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో 'బియాండ్ పాలసీ: డిజైన్డ్ టు విన్ ది గ్లోబల్ జీసీసీ రేస్' అనే అంశంపై ఆయన ..మిగతా 2లో

# ఈగల్ ఫోర్స్‌పై డీజీపీ సమీక్ష

**డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం**

**పిడి యాక్ట్ పెట్టే ఆలోచన.. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు**

**సమీక్షలో డిజిపి సివి ఆనంద్**

**హైదరాబాద్, మే 7 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ..మిగతా 2లో



# పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే సంకల్పంతో 'తెలంగాణ రైజింగ్ విజన్ 2047'కు శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రపంచంలోని అనేక నగరాలు అస్తవ్యస్త పట్టణీకరణ వల్ల 'అర్బన్ కొలాప్స్' కోరల్లో చిక్కుకున్నాయని, అలాంటి చారిత్రక తప్పిదాన్ని హైదరాబాద్ విషయంలో తాము చేయాలనుకోవడం లేదన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించే బాధ్యతను తీసుకున్నామన్నారు. ఆ దిశగానే భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మెట్రో విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, ఆర్ఆర్ఆర్, మూసీ ప్రక్షాళన, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐకం ఇన్నోవేషన్ హబ్ తదితర కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామన్నారు. కేవలం టెక్ కంపెనీలే కాకుండా... బ్యాంకింగ్, లైఫ్ సైన్సెస్, సెమీ కండక్టర్లు, రక్షణ రంగం, ఎఫ్ఎంసీజీ, స్పేస్ టెక్, ఆతిథ్యం తదితర బహుళ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థలు జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయన్నారు. గతేడాది 70కి పైగా జీసీసీలు




ప్రారంభమయ్యాయని, దేశంలో ఇదే అత్యధికమని వివరించారు. ఈ ఏడాది కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించి... వాటిల్లో కొత్తగా లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను కేవలం బ్యాక్ ఆఫీస్ ఆపరేషన్లకే పరిమితం చేయకుండా... వాటిని 'గ్లోబల్ వాల్యూ సెంటర్లు'గా మార్చేలా ప్రత్యేక 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో ఉన్న 'సిలికాన్ డెన్సిటీ (విభిన్న రంగాల నిపుణుల లభ్యత)'ని అందిపుచ్చుకుని 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాస్కాం ఛైర్మన్ శ్రీకాంత్, ప్రెసిడెంట్ రాజేష్ నంబియార్ తదితరులు పాల్గొన్నారు.



## ఈగల్ ఫోర్స్‌పై డీజీపీ సమీక్ష

**మొదటి పేజీ తరువాయి...**

పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి యూనివర్సిటీలతోపాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.



## వివేకనంద నగర్ డివిజన్ పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట

**రామకృష్ణ వీధిలో భారీ స్వచ్ఛత కార్యక్రమం -- మట్టి దిబ్బలు, చెత్త తొలగింపు**

**రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, మే 7 (నమస్తే ఉదయం)**


శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకనంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో కాలనీ అభివృద్ధి, పరిశుభ్రత కోసం కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి నేతృత్వంలో మున్సిపల్ ట్రాక్టర్ సహాయంతో రోడ్లపై పేరుకుపోయిన మట్టి కుప్పలు, రాళ్లు, చెత్త చెదారం, పాత పురాతన వస్తువులు పూర్తిగా తొలగించి కాలనీ అంతటా పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించారు. కాలనీలోని ప్రధాన వీధులు, అంతర్గత రోడ్లపై మిగిలిపోయిన మట్టి దిబ్బలను పూర్తిగా తొలగించి రోడ్లను శుభ్రంగా మార్చడం పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పరిశుభ్రమైన కాలనీ నిర్మాణమే తమ లక్ష్యమని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజీ సమస్యలు, మంచినీటి ఇబ్బందులు, వీధి దీపాల సమస్యలు లేదా ఇతర పౌర సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే కమిటీ సభ్యులకు తెలియజేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అలాగే కాలనీవాసులకు ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు రోడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త చెదారం రోడ్లపై వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా నిర్లక్ష్యంగా రోడ్లపై చెత్త వేస్తే మున్సిపల్ అధికారులు, కాలనీ కమిటీ సభ్యులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కాలనీ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజల ఆరోగ్యం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా గట్టు తిమ్మప్ప

**పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా**

**నియమక పత్రం అందుకున్న తిమ్మప్ప**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే7(నమస్తే ఉదయం)**



వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ చైర్మన్ గా గద్వాల జిల్లా గట్టు మండలానికి చెందిన తిమ్మప్ప నియమితులయ్యారు. బుధవారం తెలంగాణ ప్రభుత్వం 17 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్లను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ చైర్మన్ గా గట్టు తిమ్మప్పను నియమించడంతో గురువారం హైదరబాద్ లోని గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ చైర్మన్ గా గట్టు తిమ్మప్ప నియామక పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ... ప్రభుత్వం తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో న్యాయం చేసేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.




## 'జనగణన 2027' అవగాహన ర్యాలీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 7(నమస్తే ఉదయం)**


భారత జనాభా గణన- 2027లో అందరూ భాగస్వాములు కావాలని గద్వాల డీటీ అజిత్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం గద్వాల పట్టణంలో జనగణన (జవఅంబం) 2027 పై అవగాహన కార్యక్రమం అధికారుల నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల తహసీల్దార్ కార్యాలయం నుంచి గద్వాల పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరందేశాభివృద్ధిలో జనగణన యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రతి పౌరుడి వివరాలు నమోదు కావాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఈ సందర్భంగా డీటీ అజిత్ వివరించారు . ప్రజలు తమంతట తామే ఆన్‌లైన్ ద్వారా వివరాలను నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' విధానంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.పౌరులందరూ ఈ జనగణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని, స్వయం గణన పద్ధతిని వినియోగించుకుని వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ప్రాంతీయ అభివృద్ధికి ఈ గణాంకాలు ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, రేషన్ షాపు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని ముట్టడి చేసిన కౌన్సిలర్లు

**గద్వాల జిల్లా ప్రతినిధి,మే7(నమస్తే ఉదయం)**

గత మూడు రోజుల నుండి మిషన్ భగీరథ త్రాగునీటి రాక గద్వాల పట్టణ ప్రజలు త్రాగు నీటికి ఇక్కట్లు ఏర్పడాయి. ఈ మేరకు గురువారం గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, నాయకులు జూరాల ప్రాజెక్టు వద్ద మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని ముట్టడి చేశారు. గద్వాలకు రావలసిన తాగు నీటి వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. దీంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల మిషన్ భగీరథ అధికార యంత్రాంగం వారితో సమావేశమయ్యారు. ప్రతిరోజు గద్వాల పట్టణానికి త్రాగు నీటి కోసం 10500 ఎంఎల్ టి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు.



## కరీంనగర్‌లో రాజకీయ యుద్ధం

**మొదటి పేజీ తరువాయి...**

క్యాంపు ఆఫీసు ఫర్నిచర్ ధ్వంసం చేశారు బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ వద్దకు భారీగా చేరుకున్న కార్యకర్తలను అడ్డుకోవడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు బీజేపీ శ్రేణులపై లాఠీచార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. ఈ తోపులాటలో పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ వద్ద భారీగా పోలీస్ బలగాలను మోహరించారు. కరీంనగర్ పట్టణంలో అదనపు సిబ్బందితో నిఘా పెంచారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు, దానికి నిరసనగా బీజేపీ శ్రేణులు చేసిన దాడితో జిల్లాలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గంగుల ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టేందుకు పాడి కౌశిక్ రెడ్డి రాగా.. బీజేపీ శ్రేణులు ఆ కార్యాలయంపై దాడి చేశారు. లోపల కౌశిక్ రెడ్డి మీడియా సమావేశం కొనసాగుతుండగానే.. బీజేపీ కార్యకర్తలు కార్యాలయంపై దాడిచేశారు. బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**"బండి సంజయ్ కు డ్రగ్స్ అలవాటు ఉంది"**

కరీంనగర్లో హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ లో కేంద్రమంత్రి బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తంబాకులో డ్రగ్స్ కలిపి తినడం వల్లే బండి సంజయ్ కు బట్టతల వచ్చిందని దుయ్యబట్టారు. నోటికొచ్చినట్లు మాట్లాడటం తమకు కూడా చేతనవుతుందని, బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. గతంలో ఆయన తన భార్య పుస్తెల్ని అమ్మి ఎన్నికల్లో పోటీ చేసినట్లు చెప్పారన్నారు. ఎన్నికల్లో బండిసంజయ్ పంచినద అవినీతి డబ్బా లేక రేవంత్ పంపిన డబ్బా అని ప్రశ్నించారు. కేటీఆర్ పై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, ఏ అంశం మీదనైనా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని కౌశిక్ రెడ్డి తెలిపారు. డ్రగ్స్ టెస్టుకు కేటీఆర్ ను తాను తీసుకొస్తానని, ఇందుకు బండి సంజయ్ కూడా సిద్ధం కావాలని సవాల్ చేశారు. బండి సంజయ్ కు డ్రగ్స్ అలవాటు ఉందని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహంతో దాడులకు పాల్పడ్డారు.

## వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు

**మొదటి పేజీ తరువాయి...**

బృందాలు తీసుకునే రూ.10 లక్షల రుణానికి సంబంధించిన వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. మహిళా స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళికను ఈరోజు ప్రజాభవన్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక బృందాల సభ్యులకు రూ.25,228.89 కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు సీతక్క తెలిపారు. మహిళా సంఘాల రుణాల వడ్డీ కోసం రూ.2,500 కోట్లు వ్యయం చేస్తామని వెల్లడించారు. 'మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి' అనే నినాదంతో ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణమవుతుందని వ్యాఖ్యానించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీతక్క తెలిపారు.

## కొనసాగుతున్న ఉత్కంఠ

**మొదటి పేజీ తరువాయి...**



ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీ తోనే రావాలని గవర్నర్ సూచించారు అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే గవర్నర్‌ను కోరింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించే అవకాశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినా, ఇంకా అధికారికంగా చెప్పలేదు. టీవీకేకు తొలుత అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాన్ని డీఎంకే కూడా వ్యక్తం చేసింది. ప్రొటోకాల్ ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికి అందించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ నిరాకరించారు. ప్రమాణస్వీకారానికి ముందే ఆ ఏర్పాటు తనకు వద్దని విజయ్ చెప్పినట్లు టీవీకే వెల్లడించింది. తమిళనాడులో టీవీకే నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధం నెలకొనడంతో ఆయన కాన్వాయ్‌ను వెనక్కి తీసుకున్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గురువారం పార్టీ నుంచి వచ్చిన స్పందనను పోలీసు అధికారులు కూడా ధ్రువీకరించారు. తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం ప్రొటోకాల్ ప్రకారం అందించిన సీఎం కాన్వాయ్ వాహనాలను విజయ్ తిరిగి ఇచ్చేశారని, తాము ఉపసంహరించుకోలేదని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. అలాగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. మే 4న ఫలితాల తర్వాత నాలుగు కాన్వాయ్ వాహనాలను పోలీసు శాఖ అందించింది. అలాగే ఆయన ఇంటి వద్ద కూడా భద్రతను పెంచింది. కాగా.. గవర్నర్ వద్దకు వెళ్లేటప్పుడు విజయ్ ప్రభుత్వ వాహనాన్ని వినియోగించలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# మంటల్లో సజీవ దహనం అయిన ఓ యువకుడు

**బుద్వేల్, మే 7 (నమస్తే ఉదయం)**

ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ తో మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బృందావన్ కాలనీలోని ఓ ఇంటి మొదటి అంతస్థు పూర్తిగా కాలిపోయింది. ఈ మంటల్లో పడుకుని ఉన్న వికాస్ కుమార్ సింగ్ (23) అనే యువకుడు కాలి సజీవ దహనం అయ్యాడు. హృదయ విదారకమైన ఈ సంఘటన గురువారం ఉదయం జరిగింది. ఎస్ఐ పైడి నాయుడు వివరాలను వెల్లడిం చారు. బీహార్ కు చెందిన విజయ్ కుమార్ కుటుంబం 20 సంవత్సరాల క్రితం బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చి మైలార్దేవుపల్లి బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్నారు. అతనికి బృందావన్ కాలనీలో మూడంతస్థుల భవనం ఉంది. ఆయన కుమారుడు వికాస్ కుమార్ సింగ్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తాడు. బుధవారం రాత్రి విజయ్ కుమార్ మనువడు మనీష్ సింగ్ యాదవ్ (16), కుమారుడు



మంటల్లో కాలిపోయిన ఇల్లు

వికాస్ కుమార్ సింగ్ (23) లు మొదటి అంతస్థులో పడుకున్నారు. విజయ్కుమార్ కుటుంబం గ్రౌండ్ ఫ్లోర్ లో ఉ ంది. గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో మనీష్ కుమార్ సింగ్ నిద్రలేచి ప్రతి రోజు మాదిరిగానే వాకింగ్ కు వెళ్లాడు. ఆ తర్వాత ఆ ఇంట్లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. బెడ్రూమ్ లో పడుకున్న వికాస్ కుమార్ సింగ్ మంటలకు లేచి హాల్ లోకి వచ్చాడు. మం టలు ఎక్కువ కావడంతో ఆయన ఆ మంటల్లో కాలి సజీవ దహనం అయ్యాడు. పై అంతస్థులో మంటలు వస్తున్నాయని గమనించిన క్రింద పోర్షన్ లో ఉన్న విజయ్ కుమార్ తో పాటు ఆ ఇంట్లో ఉన్న వారు బకెట్ లతో నీళ్లు పోసి మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. అయిన ఫలితం కనిపించలేదు. ఫైరిం జన్ కు ఫోన్ చేయగా చాంద్రాయణగుట్ట ఫైర్ స్టేషన్ నుంచి అగ్నిమాపక బృందం వచ్చి మంటలను ఆర్పివేశారు. అప్పటికే వికాస్ కుమార్ సింగ్ మరణించాడు. కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వేపై కారు బోల్తా

**అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలిపిన పోలీసులు**

**బుద్వేల్, మే 7 (నమస్తే ఉదయం)**

పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే పై వేగంగా కారు నడపి ఢీ వైడర్ ను ఢీ కొట్టడంతో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న వారికి స్వల్ప గాయాలు అయ్యాయి. పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే పై పెట్టిన మూడు పూల కుండీలు ధ్వంసం అయ్యాయి. వివరాలను రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ సీహెచ్ రాజు లు వెల్లడించారు. హిమాయత్ సాగర్ లార్డ్స్ ఇంజనీరింగ్ కాలేజీ లో చదువుతున్న యువకులు గురువారం మద్యాహ్నం ఒంటి గంటల సమయంలో టీఎస్ 09 ఈవీ5663 నెంబరు సుజుకీ ఎస్ క్రాస్ కారులో పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే పై ప్రయాణిస్తున్నారు. కారును నడుపుతున్న మహ్మద్ షఫియాన్ అర్షక్ వేగంగా నడుపడంతో పిల్లర్ నెంబర్ 150 వద్ద కారు ఢీ వైడర్ ను ఢీ కొట్టి మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వెళ్లే మార్గంలో పల్టీ కొట్టి పడిపోయింది. కారులో ఉన్న అల్తాఫ్. అబ్దుల్లా లకు స్వల్ప గాయాలైనాయి. రోడ్డుపై ఉన్న పూల కుండీలు ధ్వంసం అయ్యాయి. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.






మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డిని ఆమె నివాసంలో కలసి జన్మ దినం సందర్భంగా సన్మానిస్తున్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, రావుల జంగయ్య, సరికొండ దుర్గేశ్, బండ్ల నరేందర్, కోరని రవీందర్, గిరిబాబు, కట్టెలమండి గౌతమ్, తదితరులు

- బుద్వేల్, నమస్తే ఉదయం



యువ నాయకులు, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి ని గురువారం శ్రీ నగర్ కాలనీ లోని ఆయన నివాసంలో కలసిన బీ ఆర్ ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేష్ , కోరని రవీందర్, బండ్లగూడెం నరేందర్ తదితరులు



## ఈనెల 10వ తేదీన జరిగనున్న ప్రధాని మోడీ సభను బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలి

**రాజేంద్రనగర్, మే 7(నమస్తే ఉదయం)**

మే 10 వ తేదీ జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ చలో పరేడ్ గ్రౌండ్ కు భారీ సంఖ్యలో తరలిరావాలని యువ మోర్చా డివిజన్ అధ్యక్షుడు సుల్గే మణికంఠ పిలుపునిచ్చారు. శుక్రవారం సమావేశం లో అత్తాపూర్-హైదర్ గూడ డివిజన్ నుండి భారీ ఎత్తున 100 కు పైగా బైక్ లతో ర్యాలీ నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశం లో బీజేపీ డివిజన్ పార్టీ అధ్యక్షులు సుల్గే వెంకటేష్, పస్పుల సందీప్ ముదిరాజ్ , జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అమర్ రెడ్డి,భూపాల్, అఖిల్, లఖన్, శివరాజ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక సంక్షేమ శాఖ ద్వారా అందజేసే గుర్తింపు కార్డులను తీసుకోవాలి

**బుద్వేల్, మే 7 (నమస్తే ఉదయం):**




సుంకర రామ్మోహన్ రావు

భవన నిర్మాణ రంగంతో పాటు ఇతర నిర్మాణ రంగంలో పనిచేసు బిన్న ప్రతి ఒక్కరు కార్మికశాఖ అందజేసే గుర్తింపు కార్డును పొందడం ద్వారా ప్రభుత్వం ద్వారా అందజేసే సంక్షేమ పథకాలకు అర్హులౌతారని కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీడబ్ల్యుఎఫ్ఐ) జాతీయ ఉపాధ్యక్షులు సుంకర రామ్మోహన్ రావు తెలిపారు. 2025 నవంబరు నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కార్మికశాఖ ఆధ్వర్యంలో కార్డు దారులకు మేలు చేసే విదంగా పథకాలను చేపట్టిందన్నారు. ఇదంతా తమ సంఘం తో పాటు ఇతర కార్మిక సంఘాలు చేసిన పోరాట ఫలితమే అని గుర్తు చేశారు. కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరు తమ ఆధార్, ఫోటోలు పెట్టి కార్మికశాఖ అందజేసే గుర్తింపు కార్డు ను తీసుకోవాలన్నారు. కార్డు ఉన్న మహిళ ప్రసవ సమయంలో ప్రసూతి కానుకగా రూ. 30వేలు, వారి పిల్లల వివాహ సమయంలో రూ.30 వేలు కానుకగా అందజేయడం జరుగుందన్నారు. కార్డు ఉన్న కార్మికులు గతంలో సహజ మరణం పొందితే వారి కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయలు ఇచ్చేవారని, నేడు దానిని రెండు లక్షలకు పెంచడం జరిగిందన్నారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిసే గతంలో రూ. 6లక్షలు ఇచ్చేవారని, నేడు దానిని రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ప్రమాదవశాత్తు శాశ్వత అంగవైకల్యం కలిగితే రూ. 5లక్షలు, పాక్షికంగా అంగవైకల్యం కలిగితే రూ. 4లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నేపధ్యంలో ప్రతి కార్మికుడు తప్పనిసరిగా కార్మికశాఖ అందజేసే గుర్తింపు కార్డులను తీసుకుని ప్రభుత్వం అందజేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నల్లాకు అక్రమంగా బిగించిన మోటార్లు స్వాధీనం చేసుకున్న జలమండలి విజిలెన్స్ పోలీసులు

**హైదరాబాద్, మే 7(నమస్తే ఉదయం)**



జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న మోటార్లు సీజ్ చేసారు. గురువారం రోజున ఉ ప్పల్ జోన్, రామంతపూర్ వార్డ్, గోకుల్ నగర్, నగేష్ నగర్ పరిధిలో నల్లాకు బిగించిన మోటార్లును విజిలెన్సు అధికారులు నీటి సరఫరా సమయంలో పర్యటించి పైపులైనుకు అక్రమంగా బిగించిన 5 మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారు.



ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి టైల్స్, ఇటుకల తయారీ పరిశ్రమ ను ప్రారంభించి పరిశీలిస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

## పర్యావరణ పరిరక్షణ కోసం నిర్మాణ్ ఈకో ప్లాస్టిక్ సొల్యుషన్స్ కృషి

**బుద్వేల్, మే 7 (నమస్తే ఉదయం)**

ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి టైల్స్, ఇటుకల ను తయారీ చేసే నిర్మాణ్ ఈకో ప్లాస్టిక్ సొల్యూషన్స్ తయారీ కేంద్రాన్ని బుధవావరం కాటేదాన్ లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. అమెరికా లో కంప్యూటర్ సైన్స్ చదివి, ఐదు సంవత్సరాలు కార్పొరేట్ రంగంలో పనిచేసిన రిషితోష్ సింగ్ గిల్ స్వదేశానికి తిరిగి వచ్చి ఈ పరిశ్రమ ను ఏర్పాటు చేశారు. అమెరికా లో ఉన్న సమయంలో అక్కడి సర్క్యూలర్ ఎకనామి విధానాన్ని గురించి చూసిన రిషితోష్ సిం గ్ గిల్ అక్కడి మౌళిక వసతులు కొన్ని దశాబ్దాల పాటు ఎలా స్థిరంగా నిలుస్తున్నాయో చూసి దానిపై అధ్యయనం చేశాడన్నారు. అందులో బాగంగానే ఆయన ప్లాస్టిక్ వ్యర్థాలనుంచి టైల్స్, ఇటుకలు తయారు చేసే పరిశ్రమను స్థాపించడానికి ముందుకు వచ్చారన్నారు. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలుగకపోగా, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మాజీ కమిషనర్ ఏం విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.



చింతల్ మెట్ లేబర్ అడ్డా వద్ద కార్మికులకు
సంక్షేమ కార్డుల వల్ల కలిగే లాభాలను వివరిస్తున్న కార్మిక శాఖ అధికారులు

## ప్రతి కార్మికుడు కార్మికశాఖ అందజేసే సంక్షేమ కార్డులు తీసుకోవాలి

**బుద్వేల్, మే 7 (నమస్తే ఉదయం)**

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు, కార్మికురాలు రూ.110 లు చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలి లో తమ పేరు నమోదు చేసుకోవాలని శంషాబాద్ కార్మికశాఖ కార్యాలయం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి వల్య, జూనియర్ అసిస్టెంట్ శ్యాంకుమార్ తెలి పారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కార్మికశాఖ ద్వారా అందజేసే సంక్షేమ కార్డు గురించి ఆయన బుధవారం చింతల్ మెట్ లేబర్ అడ్డా లో అవగాహన కల్పించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయుసీ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఒక సారి కార్డు పొందిన వారికి ఐదు సం వత్సరాల పాటు కార్డు కాలపరిమితి ఉంటుందన్నారు. కార్డు ఉన్న మహిళ ప్రసూతి కానుకగా రూ. 30వేలు, వారి కుటుంబంలో ఆడపిల్ల వివాహానికి కానుకగా రూ.30 వేలు అందజేయడం జరుగుతుం దన్నారు. కార్డు పొందిన కార్మికులు ఎవరైన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ. 10లక్షలు ప్రమాద భీమా క్రింద ఇవ్వడం జరుగుతుందన్నారు. సహజ మరణం పొందితే రూ. 2లక్షలు అం దజేయడం జరుగుతుందన్నారు. డబ్బులు నేరుగా లబ్దిదారుడు బ్యాంకు ఖాతాలోనే జమా అవుతాయన్నారు. మధ్యవర్థుల ప్రమేయం లేకుండానే కార్డులు పొందవచ్చన్నారు. ఈ కార్డును ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి మీ సేవా ద్వారా రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ కార్మిక సంఘం నాయకులు ఎండీ సలీం, సయ్యద్ ఖాజ, అలీ, ఎండీ సాబీర్ తదితరులు పాల్గొన్నారు.




సోషల్ మీడియాలో పోలీస్ అధికారిగా ఫోటో పెట్టిన మహమ్మద్ అబుబాకర్ అలీ తపస్సుమ్

## సోషల్ మీడియాలో పోలీస్‌గా పోస్టు చేసిన వ్యక్తి అరెస్ట్

**బుద్వేల్, మే 7 (నమస్తే ఉదయం)**

సోషల్ మీడియాలో, ఇన్స్ ట్రా గ్రామ్ లో పోలీసు అధికారిగా నటిస్తు ఆయుధాలను ప్రదర్శిస్తున్న శాస్త్రీపురం ఎండీ పాన్షాప్ సమీపంలో నివాసం ఉండే మహ్మద్ అబుబాకర్ అలీ తబస్సుమ్ (27) అనే జోమాటో డెలివరి బాయ్ ను హైదరాబాద్ నగర టాస్క్ ఫోర్స్ డీసీపీ విభావ్ గైక్వాడ్ పర్యవేక్షణలో రాజేంద్రనగర్ టాస్కోఫర్స్ బృందం, కాలాపత్తర్ పోలీసులు బుధవారం రాత్రి అరెస్ట్ చేశారు. అతని నుంచి రూ.10 వేలు విలువ చేసే సెల్ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. ఏఈ ఆధారిత సాఫ్ట్వేర్ ను ఉపయోగించి తనను తాను పోలీసు అధికారిగా చిత్రీకరిస్తు ఆయుధాలను ప్రదర్శిస్తు ప్రజలను తప్పుదోవ పట్టించేవిదంగా మహ్మద్ అబుబాకర్ అలీ తబస్సుమ్ వ్యవహరించాడన్నారు. కాలపత్తర్ పోలీస్ స్టేషన్ ముందు నిలబడి తాను పోలీస్ ఇన్స్పెక్టర్ అనే విదంగా పోటోలు ఇన్స్టాగ్రామ్ లో పెట్టారన్నారు. తల్వార్లు పట్టుకుని సోషల్ మీడియా లో పోస్టు చేశాడన్నారు. దీనిపై ఆరా తీసి అతనిని అరెస్ట్ చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని టాస్కోఫర్స్ పోలీసులు తెలిపారు.

